31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 02 మే 2026 పేజీలు : 8

### పంచాయితీ కార్మికులకు

## ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలి

**మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 1 :** పంచాయితీ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం చలగల్ గ్రామపంచాయతీ వద్ద మేడే దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, మాజీ జడ్పి వైస్ చైర్మన్ హరి చరణ్ రావులు హజరయ్యారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ -2లో




# కార్మికుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 1 : కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మేడే సందర్భంగా కార్మిక దినోత్సవం, బాల భరోసా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. బాల భరోసా కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాదులో ప్రారంభిచారని, జగిత్యాల జిల్లాలో మొట్టమొదటిసారిగా బాల భరోసా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. నషా విముక్తి, బాధితులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని, బాధితులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి చిన్నారి ఆరోగ్యవంతంగా, విద్యావంతంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ -2లో

### ఘోర రోడ్డు ప్రమాదం....

# ఆరుగురు సిరిసిల్ల వాసుల మృతి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విషాదం**







చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 01 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి ఆరుగురు హైదరాబాద్ ఓఆర్ఆర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మరోకరు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడు తున్నారు. సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నేత బొల్లి రాంమోహన్ సొదరుడు బొల్లి రాజు కుటుంబ సభ్యులు ఈ ప్రమా దంలో మృతి చెందినట్లు తెలిసింది. ఈ రోడ్డు ప్రమాదం విషయం సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారీ కి తెలియడంతో బొల్లి రాంమోహన్ కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. విషయం తెలియడంతో బొల్లి రాంమోహన్ బోరున విలపించారు. కుటుంబ సభ్యులు హైదరాబాద్ తరలివెళ్లారు. రోడ్డు ప్రమాదంలో సిరిసిల్ల బీఆర్ఎస్ నేత రాం మోహన్ సొదరుని కుటుంబ సభ్యులు మృతి చెందిన విషయం తెలియగానే సిరిసిల్ల -2లో

### మేధాశక్తితో

## ఇంజనీర్లుగా తయారవుతారు



**మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 1 :** విద్యార్థులు మేధాశక్తితో ఇంజనీర్లుగా తయారవుతారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో టీ ఫైబర్ నెట్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు సూపర్ సమ్మర్ క్యాంపును మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. పెద్దపల్లి జిల్లా మంథనిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీ ఫైబర్ నెట్ ద్వారా నిర్వహిస్తున్న సూపర్ సమ్మర్ క్యాంప్ క్యాంపును సందర్శించి విద్యార్థిని విద్యార్థులు క్యాంపులో నేర్చుకుంటున్న అటువంటి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి

## పంచాయతీ కార్మికులకు...

**మొదటి పేజీ తరువాయి..**భవిష్యత్తు గ్రామ స్వరాజ్యం గ్రామ అభివృద్ధి పైన ఆధారపడి ఉందని, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడంతో పాటు సరిపడా నిధులు సమకూర్చాలని, కేంద్ర ప్రభుత్వం నుండి 15వ ఆర్థిక సంఘం ద్వారా వస్తున్న నిధులు తప్ప గ్రామపంచాయతీలకు రాష్ట్రం నుండి నిధులు రావడం లేదన్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ద కార్మికులకు వేతనాలు గ్రామపంచాయతీ ద్వారా చెల్లించడం వలన పంచాయతీలపై భారం పడుతుందని, గ్రామాల అభివృద్ధి జరగడం లేదన్నారు. గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు వేతనాలు ప్రభుత్వం ద్వారా చెల్లించినట్లయితే స్థానిక సంస్థలపై భారం పడకుండా గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా గ్రామ పంచాయతీలకు నిధులు సమకూర్చారని, గత ప్రభుత్వంలో పల్లెల్లో గ్రామాలలో వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డులు, చెత్త సేకరణకు ట్రాక్టర్లు హరితహారం కార్యక్రమంలో చెట్లు నాటడం, క్రీడ మైదానాలు, నర్సరీలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను రైతులను విస్మరిస్తుందని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాటలు చెల్లుబాటు కావడం లేదన్నారు. ఈనెల 6వ తేదీన వరంగల్లో రైతు డిక్లరేషన్ పేరిట రైతులకు చేసిన హామీలు అమలవడం లేదని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రైతు సభ ద్వారా ఉద్యమం చేపడుతున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగి రైతులు సాగు పంటలను కొనుగోలు చేయాలన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాలు సర్వ స్వతంత్రులని, గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని తొలగించే బాధ్యత ఎవరికి లేదని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ప్రావిడెంట్ ఫండ్ కల్పించాలన్నారు.

## తిమ్మపూర్ ఈనాడు విలేకరి బొజ్జ రాజు మరణం పత్రికా రంగానికి తీరని లోటు...



చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 01 : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఈనాడు రిపోర్టర్ ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందడం అత్యంత బాధాకరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే ఐజేయు)వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్..ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, సీనియర్ జర్నలిస్టు కొండా లక్ష్మణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల అనిల్ తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రాకేష్ వేల్పుల రాజు కరీంనగర్ ఈనాడు యూనిట్ జర్నలిస్టులు తిమ్మాపూర్,మానకొండూర్ ఇతర ప్రాంతాల జర్నలిస్టు లు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈనాడు రిపోర్టర్ రాజ్కుమార్ మృతి జర్నలిస్ట్ రంగానికి తీరని లోటు వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని.. రాజు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూన్నాం.

## ఘనంగా సీనియర్ జర్నలిస్టు పెళ్లి రోజు వేడుక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 1. :** కమాన్ పూర్ మండల సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ పెండ్లి రోజు వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు పెళ్లిరోజు వేడుక కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో జరగగా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను ఘనంగా సన్మానించి చిత్రపటాన్ని బహుకరించారు. మరెన్నో పెళ్లిరోజులు జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, పిడుగు నరసయ్య, గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్, వార్డు సభ్యుడు దామెర దేవయ్య, కాంగ్రెస్ నాయకులు ముదాం కొమురయ్య ముకుంద శ్రావణ్, వడ్లకొండ శంకరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మొదటి పేజీ తరువాయి....** తీసుకుంటోందని, అంగన్వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో గ్రామ స్థాయిలోనే సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఆర్బిఎస్ కె కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఉన్నత స్థాయి వైద్య సేవలు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం విషయంలో కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవన నిర్మాణ కార్మికులకు బీమా, ఆర్థిక సహాయం, విద్యా ప్రోత్సాహకాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, ఇటీవల జరిగిన మేళాలో అనేక మంది యువతకు ఉద్యోగాలు లభించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక " 199 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయ మైన మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా "బాల భరోసా" పథకం ద్వారా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, పిల్లల్లో ఉన్న వైకల్యాలను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా వారి భవిష్యత్తును భద్రపరుస్తున్నామన్నారు. గ్రామ స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది సమన్వయంతో సేవలు అందించడం ద్వారా ప్రతి చిన్నారికి నాణ్యమైన ఆరోగ్య సేవలు చేరుతున్నాయని పేర్కొన్నారు. ఆరిబిఎస్ కె కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఉన్నత స్థాయి వైద్య సేవలు కూడా అందుబాటులోకి వస్తున్నాయన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న బీమా, ఆర్థిక సహాయం, విద్యా ప్రోత్సాహకాలు వంటి పథకాలు = వారికి ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. ఇక యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, జగిత్యాలలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో అనేక మంది యువతకు ఉద్యోగాలు లభించడం ఆనందకరమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని, ప్రజలు కూడా ఈ అవకాశాలను వినియోగించుకొని తమ జీవితాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముఖ్యంగా మహిళలు, పిల్లలు, కార్మిక కుటుంబాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. "బాల భరోసా" పథకం ద్వారా 0–5 సంవత్సరాల పిల్లల్లో అభివృద్ధి లోపాలు, వైకల్యాలను తొలిదశలోనే గుర్తించి, తగిన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో గ్రామ స్థాయిలో నే స్క్రీనింగ్ నిర్వహించి, అవసరమైన పిల్లలను ఆర్బిఎస్కె కార్యక్రమం ద్వారా ఉన్నత స్థాయి వైద్య సేవలకు పంపిస్తున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్మిక కుటుంబాల సంక్షే మానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా సహాయం, వైద్య సేవలు వంటి ప్రయోజనాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలకు యువత మంచి స్పందన ఇస్తున్నారని, ఈ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ముఖ్యంగా "బాల భరోసా" పథకం ద్వారా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, 0--5 సంవత్సరాల పిల్లల్లో అభివృద్ధి లోపాలు, వైకల్యాలను తొలిదశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో గ్రామ స్థాయిలోనే స్క్రీనింగ్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వ? వాస్తున్నామని, అవసరమైన పిల్లలను ఆర్బిఎస్ కె ద్వారా ఉన్నత స్థాయి వైద్య సేవలకు అనుసంధానం చేస్తున్నామని వివరించారు. జిల్లాలో కార్మికుల సంక్షేమానికి సంబంధించి కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న పథకాల పై అవగాహన కల్పిస్తూ, వారికి లభించే ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, ఇటీవల నిర్వహించిన మేళాలో అనేక మంది యువతకు ఉద్యోగాలు లభించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు కూడా ఈ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. మేడే సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎంప్లాయిమెంట్ ఆఫీస్ నుంచి ఉత్తమ ఉద్యోగిగా జిల్లా ఉపాధి కల్పన అధికారిని సత్తమ్మ, కార్మిక శాఖ నుంచి అనిల్ కదం, సహాయ కార్మిక అధికారి జగిత్యాల ట్రైనింగ్ డిపార్ట్మెంట్ నుంచి మహేష్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ లను ప్రశంసా పత్రాలతో, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, దివ్యాంగుల శాఖ డైరెక్టర్ శైలజ, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, జిల్లా లేబర్ ఆఫీసర్ సురేంద్ర కుమార్, ప్రజా ప్రతినిధులు, ఏటిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## మేధాశక్తితో
## ఇంజనీర్లుగా తయారవుతారు

**మొదటి పేజీ తరువాయి...** శ్రీధర్ బాబు మాట్లాడుతూ.జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న సూపర్ సమ్మర్ క్యాంపు లో విద్యార్థులలో కనిపిస్తున్న సృజనాత్మకత, కళ కొత్త ఆలోచనలు, చూస్తూ ఉంటే రేపు రాబోయే కాలంలో గొప్ప ఇంజనీర్లుగా తయారవుతారని. ఈ కంప్యూటర్ యుగంలో రోబోటిక్స్ ద్వారా రోబోటిక్ ద్వారా ఆటోమేటిక్ సెన్సార్ ద్వారా మూన్ లాండింగ్ యంత్రాన్ని మూడు రోజులుగా ఈ చిన్నారులు తయారు చేయడం ఈ మారుమూల ప్రాంతంలో తయారు చేస్తామని ఈ చిన్నారులు అనుకోలేదని అన్నారు. టీ ఫైబర్ నెట్ ద్వారా ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని లో పాఠశాలను ఎంపిక చేసామని, మొత్తం 350 మంది విద్యార్థులు ఈ క్యాంపులకు వస్తామని రిజిస్టర్ చేసుకున్నారు. క్యాంపుకు విద్యార్థులు రావడం తల్లిదండ్రులు సహకరించడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను శక్తివంతంగా ముందుకు నడపాలని యావత్ రాష్ట్రమంతా విద్యార్థులకు ఈ రకమైన శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్, విద్యుత్ నియంత్రణ కమిటీ సభ్యులు, న్యాయవాది శశుభూషణ్ కాచే, పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, నాయకులు మంథని సత్యం, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెళ్ళి కిరణ్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం....

**మొదటి పేజీ తరువాయి....** ఎమ్మెల్యే కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. శంషాబాద్ ఏసీపి నాగభూ షణంను వివరాలు అడిగి తెలిసుకు న్నారు. కేటీఆర్ పీఏ మహేందర్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లారు. సిరిసిల్ల వాసులు మృతి పట్ల కేటీఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మరణించిన ఆరుగురు: శ్రీనివాస్, శివ, లాస్య, మాధవ్, కృష్ణ చంద్ర, రిషిక. (కారులో ఉన్న వారిలో నలుగురు పెద్దలు, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు). గాయపడిన వారు: ఫోటోలో ఎరుపు రంగు వృత్తంలో (రౌండప్ చేసి) ఉన్న మహిళ పేరు 'శ్వేత'. ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి ఆమె. తీవ్ర గాయాలపాలైన ఆమెను రెస్క్యూ సిబ్బంది ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు.

## డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌కు డిఎస్పీగా పదోన్నతి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 1 :** జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో డిసిఆర్బి ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అన్నారు.

# వైభవంగా గంగా గౌరీ శంకరుల కళ్యాణం

**-లోక కళ్యాణం కోసం శాంతి యజ్ఞం**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-అన్నప్రసాదం ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని ములరాంపూర్ గ్రామంలో గోదావరి నదిపై ఉన్న గంగా గౌరీ శంకరుల ఆలయంలో వార్షిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి శుక్ర వారం అర్చకులు రాముశర్మ ఆధ్వర్యం లో స్వామివారి అలయ మండపంలో లోక కళ్యాణం కోసం శాంతి యజ్ఞం నిర్వహించారు. అనంతరం గంగా గౌరీ శంకరుల ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కళ్యాణ మండపంలో వేదమంత్రో చరణ మధ్య కళ్యాణం జరిగింది.మహిళలు అమ్మవారి కీ స్వామివారికి ఓడి భియ్యం సమర్పించారు.అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది .ఈకార్యక్రమంలో సర్పంచ్ కానుగంటీ లాస్య,నాయకులు కానుగంటీ శేఖర్, అభివృద్ధి కమిటీ చైర్మన్ అక్కల నడిపిరాజన్న, గ్రామ పెద్దమనుసులు. కందుల హరీష్ లైశెట్టి రాకేష్ ,అంకతి రాజశేఖర్,బోయపెల్లి మల్లేష్ ,తరి నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తీగల ధర్మారంలో ఘనంగా గీతా హవన యజ్ఞం

**-ధర్మపురి క్షేత్రంలో భక్త జన సందోహం**



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి మండలంలోని తీగల ధర్మారం గ్రామంలోగల శ్రీకృష్ణ గీతాశ్రమంలో వైశాఖ పౌర్ణమి 47వ వార్షికోత్సవ సందర్భంగా త్రి కుండీ సంపూర్ణ గీత హవన యజ్ఞం ఘనంగా జరిగింది. శ్రీకృష్ణ గీతాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు వేముల రాజరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 1980 మే 24వ తేదీన శ్రీహనుమద్దాసు సంకల్పంచే, పూజ్యపాదులు శ్రీశ్రీశ్రీ దయానందగిరి స్వాముల కరకమలములచే స్థాపించ బడిన ఈగీతాశ్రమం 46వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా 47వ వార్షికోత్సవ వేడుకలు గీతాశ్రమ వ్యవస్థాపకులు వేముల రాజ రెడ్డి నిర్వహణలో, ధర్మజాగరణ విభాగ్ ప్రముఖ అశోక్ రావు యజ్ఞ నిర్వహణ వేముల రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ పందిరి అశోక్ మాజీ సర్పంచులు జంగిలి ప్రభాకర్, పందిరి తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ ఎన్నం మధుకర్ రెడ్డి, బాబు రెడ్డి, వేముల మల్లేశం, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గంధం రమేష్, సిగిరి జలపతి, అల్లి రాజేశం, సురేందర్, రాయమల్లు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల శ్రీవిశ్వ గాయత్రి పరివార్ శ్రీకృష్ణాభిషేకం, పూజలు, నవ కుండ గాయత్రి యజ్ఞం, సామూహిక సంకీర్తన, శ్రీమద్భగవద్గీత సామూహిక పారాయణం, హవన యజ్ఞం, అఖండ నామ సంకీర్తన, పూర్ణా హుతి తదితర సాంప్రదాయ కార్యక్ర మాలను నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాసంగికుల ప్రవచనాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వంద లాది మంది భక్తులకు నిర్వాహకులు అన్నదానం గావించారు.

**పౌర్ణమి మంగళ స్నానాలు**

గోదావరీ తీరస్థ ప్రాచీన పుణ్య తీర్థ మైన ధర్మపురి క్షేత్రంలో వైశాఖ పౌర్ణమి పర్వదిన వేడుకలు శుక్ర వారం వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. వైశాఖ పౌర్ణమికి పలువిధ ప్రత్యేకతలు న్నాయి. విశాఖ నక్షత్రానికి కాంతిని వ్యాపింప చేసే వైశాఖి పర్వదినం నాడు సుబ్రహ్మణ్య స్వామి అవతారం ఎత్తినట్లు చెపుతారు. బుద్ధుడు ఈరోజుననే పుట్టువు నొందడం జరిగింది. బుద్ధుడు వైశాఖ పూర్ణిమ నాడే జన్మించిందీ, గౌతముడు బుద్ధుడు అయిందీ, నిర్యాణం చెందినదీ వైశాఖ పూర్ణిమ నాడే కావడం విశేషం. వైశాఖ పౌర్ణమి నాడు శివుడు శరభావతారం దాల్చాడు. ఈనాడే కూర్మ జయంతిగా పేర్కొన బడింది. వైశాఖి పౌర్ణమి పర్వ దినాన నదీస్నానం, దానధర్మా చరణ గావించడం పరిపాటి. ఈసందర్భంగా శుక్ర వారం నదీ స్నానం, దైవ దర్శనార్థం అధిక సంఖ్యాకులైన భక్తులు క్షేత్రానికి అరుదెంచారు. భక్తులు, యాత్రికులు, స్థానికులు ఉద యాత్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, నదీ పురోహితులచే సంకల్పం, దానధ ర్మాది సత్కర్మలను ఆచరించి, దైవ దర్శ నార్థం దేవస్థానంలోని ప్రధానాల యాల ముందు బారులు తీరి నిలుచున్నారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో దేవస్థానం నుండి గోదావరికి వెళ్ళి, పవిత్ర నదీ జలాలను తెచ్చి, స్థానిక నాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటే శ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజ, ప్రసన్నాంజనేయ, శ్రీరామలింగేశ్వరాల యాలలో ఉదయం ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు, కుంకు మార్చనలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, అశేష భక్తజనం ప్రత్యేక పూజాదికాలు చేయించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో, సిబ్బంది సహకారంతో, అర్చకులు, వేద పండితులు సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు.

# నిరాహార దీక్షను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల టౌన్, మే 1 :**

ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావుల పిలుపు మేరకు మే 5న జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ వద్ద తల పెట్టిన ఒకరోజు నిరాహార దీక్ష విజయవంతం చేయాలని జేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబులు అన్నారు. శుక్రవారం ఉద్యో గులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జూన్ రెండు లోపు పిఆర్సి ని అమలు చేయాలని, పెన్షనర్ల మరియు ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లించాలని, హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చె యాలన్నారు. 01.09.2004కు ముందు నోటిఫికేషన్ వెలువడి ప్రస్తుతం సిపిఎస్ లో ఉన్న ఉద్యోగులను వెంటనే పాత పెన్షన్ విధానంలోనికి తీసుకరావాలని, పెండింగ్ లో ఉన్న మిగతా 64 డిమాండ్ల పరిష్కరిం చాలన్నారు. మే5న నిర్వహించే ఒకరోజు నిరాహార దీక్షను ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లను పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిజిఈజెఏసి జిల్లా కో చైర్మన్లు ట్రెసా ఎండి. వకీల్, పిఆర్టియు నాయకులు బోయినపల్లి ఆనంద రావు, యాల్ల అమరనాథ్ రెడ్డి, టిఆర్టిఎఫ్ నాయకులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, డిటిఎఫ్ నాయకులు ఎన్నం రాంరెడ్డి, టిపిటిఎఫ్ నాయకులు రాంచంద్రం, గవర్ధన్, టీజీఆర్ ఏ నాయకులు కొలిచాల రవీందర్, టిఎన్జీఓ నాయకులు సాహెద్ బాబు,రవి చంద్ర, రవీందర్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, శ్రీనివాస్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అరుణ, నారాయణ, వివిధ సంఘాల జిల్లా నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**చురకలు విలేకరి ఎండపల్లి మే 01 :** మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ గ్రౌండ్లో శుక్రవారం రోజున అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభమైంది.జిల్లా యువజన క్రీడల అధికారి (ఙూా) ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడుతోంది. మే 1 నుండి మే 31 వరకు నెలరోజుల పాటు శిబిరం కొనసాగనుంది.ఈ క్యాంపులో పాల్గొనే విద్యార్థులకు అథ్లెటిక్స్కు సంబంధించిన వివిధ ఈవెంట్స్లో రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయి పోటీలకు ఎలా సిద్ధం కావాలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.ఈశిబిరానికి కోచ్గాబైకనీ కొమురయ్య నియమితు లయ్యారు.మండలంలోనిక్రీడాకారులందరూఈ శిబిరంలో పాల్గొనవచ్చుని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోచ్బైకనీ కొమురయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్అసోసియేషన్ కార్య దర్శి మారెపల్లి కృష్ణారెడ్డి, అథ్లెటిక్స్ కోచ్ బైకనీ కొమురయ్య,మారపెల్లి శ్రీనివాస రెడ్డి, మారేపల్లి రవీందర్ రెడ్డి తదితర సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలం లోని గోదుర్ గ్రామంలో వరిదాన్య కొనుగోలు కేంద్రం ను శుక్రవారం ప్రారంభం చేశారు.ఈసందర్భంగా ఐకెపి అధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, తహశీల్దార్ వరప్రసాద్, సర్పంచ్ బండి రాజేష్ లు ప్రారంభం చేశారు.రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సుచించారు.ఈకార్యక్రమం లో ఉప సర్పంచ్ ఓంకారి లక్ష్మణ్,ఎపియం శంకర్,విడిసి చైర్మన్ పడాల రాజన్న, మహిళా సంఘం విఓలు,సభ్యులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోదురులో మేడే వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే( 01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో శుక్రవారం మేడే సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలి కళా వేదిక వద్ద ఎర్ర జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మేడే ఆవశ్యకతను, కార్మికుల పనిగంటలు రోజుకు 18 గంటల నుండి 8 గంటల సమయాన్ని, కార్మికుల హక్కుల సాధనకోసం జరిపిన పోరాటంలో అసువులు బాసిన విప్లవ వీరులను స్మరించుకుని మేడే ఔన్నత్యాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి రాజేష్,ఉపసర్పంచ్ ఓంకారి లక్ష్మణ్, సినీ నటులు, మాజీ సర్పంచ్ గోధూరు మురళి, మాజీ ఎంపీపీ, సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకటస్వామి,మాజీ సర్పంచ్ లు జాజల జగన్ రావు, సోమ ప్రభాకర్ గ్రామ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్య పరిష్కరించాం

**-కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు అండగా నిలవాలి**
**-రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**-జగిత్యాలలో 'మే' డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 1 :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన ఆర్టీసీ కార్మికులు స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అనేక అవస్థలు పడ్డారని, కార్మికులు సమ్మె చేస్తే డిస్మిస్ చేస్తానని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకల్లో భాగంగా జగిత్యాల జిల్లాలోని ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన మే డే వేడుకల్లో మంత్రి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల సింగరేణి కార్మికుల పోరాట ప్రతిమ మరువలేనిదని మంత్రి అన్నారు. నాడు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం కనీసం చర్చలకు ఆహ్వానించలేదని మంత్రి అన్నారు. ప్రజలు మార్పు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసి కార్మికులు సమ్మె చేస్తే కేవలం మూడు రోజుల్లోనే కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించామని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఐదుగురు మంత్రులు 24 సంఘాల ప్రతినిధులతో చర్చించి సమ్మెకు ముగింపు పలికామని మంత్రి తెలిపారు. కార్మికుల న్యాయమైన పరిష్కరించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు అండగా నిలవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కార్మిక సోదరులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల ఆర్టీసి కార్మి కుల సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్ తోపాటు ఆర్టీసీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే లక్ష్యం

**-కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 01 :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లోని వివిధ వ్యాపార సముదాయాల్లో పనిచేస్తున్న కార్మికులకు కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తన స్వంత నిధులతో లేబర్ & ఇన్సూరెన్స్ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కార్మికులు సమాజానికి బలమైన వెన్నెముకలని వారి శ్రమతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు కార్మికులు యూనియన్ గా ఏర్పడి ఐక్యంగా ఉంటే తమ హక్కులను సులభంగా సాధించుకోవచ్చని సూచించారు ఏవైనా సమస్యలు ఎదురైనా తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు అదేవిధంగా బ్యాంకు ఎల్‌డిఎమ్ రామ్ కుమార్‌తో కలిసి కార్మికులకు చిన్నపాటి వ్యాపారాలపై అవగాహన కల్పించారు స్వయం ఉపాధి అవకాశాలు బ్యాంకు రుణాలు పొందే విధానం ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందే మార్గాలపై వివరించారు కార్మికులు ఆర్థికంగా ఎదగడానికి ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల నెరవేరేలా ప్రభుత్వం కృషి చేస్తోంది

**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, మే 1 :** పేద ప్రజలకు గౌరవప్రదమైన సొంత ఇంటి కల నెరవేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామంలో మహిపాల్ -లహరి దంపతుల ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఎన్నో కుటుంబాలకు శాశ్వత నివాసం లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నందయ్య,ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,సర్పంచ్‌లు మల్లేష్, చంద్రశేఖర్,తిరుపతి, స్వామి, ప్రసాద్,మాజీ సర్పంచ్ రాగి శ్రీనివాస్, నాయకులు కోల శ్రీనివాస్,వినుగు మల్లారెడ్డి, సురేందర్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా రాజేష్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మహాత్మగాంది జాతీయ ఉపాధి హామి ఫిల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అబ్బ రాజేష్‌కు మే 1 కార్మికుల దినోత్సవం సందర్భంగా అడిషనల్ జిల్లా కలెక్టర్ రాజగౌడ్ చేతుల మీదుగా ఉత్తమ ఫిల్డ్ అసిస్టెంట్‌గా అవార్డు ప్రకటించి ప్రశంస పత్రం అందచేసి ప్రశంసించారు. ఈమేరకు రాజేష్ గ్రామంలో ఉపాధి హామీ పనిలలో ఎక్వ మంది కులిలకు పనులు చుపించి విధులు నిర్వహిస్తున్నందుకు గుర్తింపు లభించింది. రాజేష్ ను పలువురు అభినందించారు.

## కోరుట్లలో విద్యుత్ భద్రతా వారోత్సవం ప్రారంభం



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 01 :** కోరుట్ల టౌన్ & రూరల్ సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మే 1 నుంచి7వ తేదీ వరకు నిర్వహించ నున్న విద్యుత్ భద్రతా వారోత్సవాలు శు క్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి జగిత్యాల్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శనం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్లు చేతిపత్రాలను ఆవిష్కరించారుఅనంతరం మాట్లాడుతూ సుదర్శనం విద్యుత్ ప్రమాదాలను తగ్గించడానికి ఫీల్డ్ సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు అందరి సమిష్టి కృషి అవసరమని తెలిపారు ప్రతి దశలో భద్రతా నిబంధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిరంతర శిక్షణ భద్రతా విధానాల బలోపేతం ద్వారా భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చని సూచించారు విద్యుత్ సంబంధిత ఏ సమస్య తలెత్తినప్పటికీ 1912 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారుఈ కార్యక్రమంలో డీఈ మధుసూదన్ (మెట్‌పల్లి) ఎస్ఏఓ శ్రీనివాస్, ఏడీఈ రఘుపతి (కోరుట్ల రూరల్) ఏడీఈ భూమేశ్వర్ (కోరుట్ల టౌన్) ఏఈలు ఏఏఓలు సబ్ ఇంజినీర్లు విద్యుత్ కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**చురకలు విలేకరి,గొల్లపల్లి, మే 1 :** గొల్లపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సిఐటియూ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామ పంచాయితీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియూ ప్రధాన కార్యదర్శి జంగిలిఎల్లయ్య మాట్లాడుతూ కార్మికులహక్కుల పరిరక్షణకు సిఐటియూ నిత్యం పోరాటం చేస్తుందని, ప్రభుత్వాలు కార్మికులకు అండగా నిలువాలని, కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్, కార్మికులు పాల్గొన్నారు.

## కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,మే 1 :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించు కొని శుక్రవారం మండలంలోని ఆత్మకూర్ గ్రామాల్లో మేడే సందర్భంగా గ్రామ సర్పంచ్ చిట్యాల రాజారాం ఉపాధి హామీ కూలీలకు వేసవికాలం దృశ్యా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉపాధిహామి పనులను పరిశీలించి ప్రస్తుత ఎండ తీవ్రత మేరకు తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ పంపిణీ చేశారు. ఇందులో ఉపసర్పంచ్ కసాడి తిరుపతి, కార్యదర్శి మహేష్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్,లక్ష్మం మహిపాల్, పుర్రె దశరథం తదితరులు ఉన్నారు.

## రాయికల్ మున్సిపల్ కమిషనర్‌గా మనోహర్ గౌడ్



**చురకలు విలేకరి, రాయికల్, మే 1 :** రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా మనోహర్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన కీర్తి నాగ రాజును చొప్పదండికి బదిలీ చేశారు. గత పుర ఎన్నికలకు ముందు మనోహర్ గౌడ్ రాయికల్ నుంచి చొప్పదండికి వెళ్లగా అక్కడి నుంచి నాగరాజు రాయికల్ వచ్చారు. తాజాగా ఇద్దరిని పూర్వ స్థానాల్లో నియమించారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 1 :** ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్దిపేట పట్టణానికి చెందిన షేక్ ముస్తఫా(38)మృతి చెందాడు. మృతుడు ముస్తఫా, అతని భార్య సాహెర బేగం ఉపాధి కోసం కొడిమ్యాలలో ఉంటున్నారని,షేక్ ముస్తఫా గ్రామ గ్రామానికి తిరుగుతూ గ్యాస్ స్టవ్ లు రిపేర్ చేస్తూ జీవిస్తుంటాడని, గురువారం సాయంత్రం ధర్మపురిలోని తమ బంధువుల ఇంటికి వచ్చి టీవీఎస్ ఎక్సెల్ బయలుదేరి ఇంటికి వెళ్తున్న సమయంలో తిమ్మాపూర్ గ్రామం చేరుకోగానే రాయపట్నం నుండి ధర్మ పురి వెళ్తున్న లారీ నెంబర్ టీఎస్ 16 యూబి 7707ఎదురుగా వచ్చి ఢీకొనగా ముస్తఫా తల,ఇతర భాగాల్లో తీవ్రగాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుడి సోదరుడైన షేక్ ఇస్మాయిల్ ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి ఎస్ఐ రవీందర్ తెలిపారు.

# వ్యవసాయ రంగంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

**-సాగు ఖర్చులను తగ్గించి అధిక ఫల సాయంతో మంచి ఆదాయాన్ని పొందవచ్చు**

**-ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 01 :** వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక విధానాలు మేలైన యాజమాన్య పద్ధతులను పాటించి సాగు ఖర్చులను తగ్గించి అధిక ఫల సాయంతో మంచి ఆదాయాన్ని పొందవచ్చునని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు రైతులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ నర్సింహులు ఏఎంసి చైర్మన్ సబేరా బేగం మండల స్పెషల్ ఆఫీసర్ డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్,అఫ్జల్ బేగం, సిరిసిల్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. పి.మాధవి,డాక్టర్. కె. ప్రీతిక,మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలసాగులో యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించడం జరిగింది.విచక్షణా రహితంగా ఎరువులను,రసాయన ఎరువులను పురుగుమందులను వాడవద్దని తద్వారా నేల,నీరు కలుషితమవుతుందని వారు సూచించారు. మట్టి పరీక్ష ఆధారంగ ఎరువులను వాడి సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు అని, సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టడం ద్వారా ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను పొందవచ్చని వారు సూచించారు.వరి పంటతో పాటు ఇతర పంటలైన చిరుధాన్యాలు జొన్న,సజ్జ, పప్పు ధాన్యాలు అయిన మినుము పెసర నూనే గింజల పంటలైన పొద్దు తిరుగుడు,వేరుశనగ,నువ్వులు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.

# ఘనంగా వైశాఖ పూర్ణిమ (బుద్ధ పౌర్ణమి) వేడుకలు

**-శ్రీఆంజనేయస్వామి ఆలయంలో పురాతన శివాలయంలో వైశాఖ పూర్ణిమ పూజలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 01 :** ఎల్లారెడ్డిపేటమండల కేంద్రంలోని సద్ది మద్దుల సంఘం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామపంచాయతీ ఎదుట గల పురాతన శివాలయంలో వైశాఖ పూర్ణిమ (బుద్ధపౌర్ణమి) వేడుకలు శుక్రవారం అత్యంత విశేషంగా ఘనంగా జరిగాయి.ఆలయ పూజారి రాచర్ల హనుమాన్ల శర్మ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ వైశాఖ పూజ వైశాఖ మాసాన్ని “మాధవ మాసం” అని కూడా పిలుస్తారు, ఇది శ్రీ మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనదన్నారు.వైశాఖ పూజ విశేషాలు గురించి ఆయన వివరించారు వైశాఖ పూర్ణిమ రోజున కూర్మావతారంలో విష్ణుమూర్తిని పూజించడం వల్ల అక్షయ పుణ్యఫలం లభిస్తుందన్నారు..బుద్ధ పూర్ణిమ గౌతమ బుద్ధుడి జన్మదినం, జ్ఞానోదయం మహా పరినిబ్బాన దినం, అందుకే దీనిని ‘బుద్ధ జయంతి’గా కూడా జరుపుకుంటారని నదీ స్నానాలు దానం: పవిత్ర నదులలో స్నానం (నదీస్నానం) చేసి,దానధర్మాలు చేయడం ద్వారా నరఘోష,కర్మలు తొలగిపోతాయని నమ్మకం.రావి చెట్టు (అశ్వత్థ) పూజ ఈ మాసంలో రావి చెట్టును ఆరాధించడం వల్ల విశేష ఫలితాలు ఉంటాయని శాస్త్రాలు చెబుతున్నాయన్నారు.**విశిష్ట దానాలు:** వైశాఖ మాసంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం,అన్నదానం, జలదానం, పానకం నిండిన కుండలు, మామిడి పండ్ల దానం అత్యంత ప్రశస్తమైనవన్నారు.తులసీ పూజ: సాయంత్రం వేళ తులసి మొక్కకు దీపం వెలిగించి, శ్రీమహావిష్ణువును పూజించడం ద్వారా ముక్తి లభిస్తుందని ప్రతీతి.పూజా విధానం ఉదయాన్నే లేచి, నదీ స్నానం లేదా గంగాజలం కలిపిన నీటితో స్నానం చేయాలి.ఇంట్లో కూర్మావతార రూపంలో ఉన్న విష్ణుమూర్తిని లేదా సత్యనారాయణ స్వామిని తులసి దళాలతో పూజించాలి దానధర్మాలు చేయడం,చలివేంద్రం ఏర్పాటు చేయడం వంటివి చేస్తే మంచిది.ఈ నెలలో విష్ణుమూర్తిని పూజించడం వలన అన్ని కష్టాలు తొలగి, సుఖ సంతోషాలు కలుగుతాయని విశ్వాసమన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి బెల్లం పానకం మామిడిపళ్ళ రసం శనిగ గుడాలను తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బొమ్మ కంటి రాజయ్య గుప్త బొమ్మ కంటి శ్రీనివాసు గుప్త బచ్చు ఆంజనేయులు గుప్త టప్ప బాలయ్య గుప్తా నంది కిషన్ తదితరులు పాల్గొన్నారు,

**శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో**

సద్ది మద్దుల సంఘం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో వైశాఖ పూర్ణిమ వేడుకలు బొందుగుల మార్కండేయ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఆంజనేయస్వామి ఆలయంలో బెల్లం పానకం మామిడి పళ్ళరసంతో పాలతో పంచామృతాలతో శ్రీ ఆంజనేయ స్వామికి శివలింగానికి అభిషేకం చేశారు అనంతరం బెల్లం పానకం శనగ గుడాలు ప్రసాదాన్ని పాల్గొన్న భక్తకోటికి పంచిపెట్టారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా మే డే ఉత్సవాలు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 01 :** ఎల్లారెడ్డిపేట మండలంలో మే డే ఉత్సవాలు శుక్రవారం ఉదయం ఘనంగా జరిగాయి.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షులు నారాపురం నరసయ్య ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లోని నెహ్రూ విగ్రహం వద్ద మేడే జెండా ఆవిష్కరణ చేశారు,రాచర్ల గొల్లపల్లి గాంధీ విగ్రహం వద్ద ఆ గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్,ఎల్లారెడ్డిపేట విద్యుత్ సబ్స్టేషన్ ఎదుట సిఐటియు హెల్పర్ల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అంగూరి సతీష్ మేడే జెండాను ఎగరవేశారు.మేడే కార్యక్రమంలో భాగంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు రేసు రాజయ్య సిఐటియు హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు గొర్రె మల్లేష్ మండల ఉపాధ్యక్షులు జక్కుల మహేందర్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ ఉమెన్ రైట్స్ రాష్ట్ర వైస్ చైర్మన్ లాలా బాయ్,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి , ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ 327 కాంగ్రెస్ అనుబంధ సంఘం ప్రతినిధులు ప్రవీణ్ రమేష్ మహేందర్ గణేష్ నవీన్ బాబు గ్రామపంచాయతీ కార్మికులు పాటి శ్రీకాంత్ బాయికాడ లక్ష్మి బండి గంగవ్వ అందే ఎల్లవ్వ అందే లక్ష్మి పెద్దూరి పోసవ్వ ఏర్పుల పద్మ సాలి పద్మ జల్లిశంకర్ జల్లి దేవవ్వ నమిలికొండ బాలయ్య నమిలికొండ నరసయ్య ఊసి రాజవ్వ ఎల్లారెడ్డిపేట మండలంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది హమాలి సంఘం ఆటో యూనియన్ సంఘం ఎల్లాడిపేట మండలం సెస్ సిబ్బంది తదితరులు పాల్గొని మే డే కార్యక్రమమును విజయవంతం చేశారు.

# అంబులెన్సు వాహనంలోనే ప్రసవం

**-తల్లి బిడ్డల ప్రాణాలు నిలిపిన 108 సిబ్బంది**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 01 :** గంభీరావుపేట మండలంలో 108 సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక గర్భిణికి ప్రాణదాతలుగా నిలిచారు. గంభీరావుపేట మండలం గజసింగారం గ్రామానికి చెందిన సంపంగి హరీష అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు.బాధిత మహిళను ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే నొప్పులు తీవ్రమవ్వడంతో పరిస్థితి విషమంగా మారింది. పరిస్థితిని గమనించిన ఈఎంటి,చెలిమెల సాయికృష్ణ, పైలట్ మనోజ్ కుమార్ సమయస్ఫూర్తితో వ్యవహరించి అంబులెన్సు వాహనంలోనే ప్రసవం చేశారు. హరీష పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని, అనంతరం వారిని మెరుగైన చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిబ్బంది తెలిపారు ఆపత్కాలంలో సమయానికి స్పందించి పురుడు పోసిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**-శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజులు (మే 1వ తేది నుండి 31 తేదీ వరకు)**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 01 :** జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి భావాన్ని ఐక్యతను పెంపొందిస్తాయి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 01 :** ప్రజలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి భావాన్ని ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి లో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని పూజలు చేశారు.అంతకు ముందు హనుమాన్ దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను,భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.దేవాలయాలు సమాజానికి శాంతి కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు.అలాగే గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యగౌడ్,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# కార్మికులు తమ వృత్తులలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**-కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే,01 :** కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొనీ మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధికి కార్మికులే ఛోదక శక్తి అని అన్నారు. కార్మికులు అందరూ తమ తమ వృత్తులకు సంబంధించి నైపుణ్యాలు పెంపొందించుకోవడం వల్ల, ఉన్నతి సాధించగలుగుతారని వివరించారు. ప్రతి ఒక్కరూ కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్మికులకు,ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాలు పొందాలని చెప్పారు. నైపుణ్యాలు ఉన్న కార్మికులకు విదేశాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని..కార్మికులు తదనుగుణంగా ఆలోచన చేసి అవకాశాలు అందిపుచ్చు కోవాలని వివరించారు.ప్రభుత్వాలు కూడా కార్మికుల్లో నైపుణ్యాలు పెంచేందుకు శిక్షణలు ఇస్తున్నాయని, కార్మికులు వాటిని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్మిక శాఖ "అచీవ్మెంట్స్,ఆక్టివిటీస్" బుక్ లెట్ ఆవిష్కరించారు. పలువురు కార్మికులకు జ్ఞాపికలు అందించి, శాలువాలతో సత్కరించారు. అనంతరం అధికారులు, కార్మికులు కలెక్టర్‌కు జ్ఞాపిక అందించి,శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ (కిషోర్) కుమార్‌కు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ముత్యం రెడ్డి,కార్మికశాఖ అధికారి రాజలింగు,ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి,కోటిరెడ్డి,ఇతర అధికారులు, సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని గీతా కార్మికుని బలవన్మరణం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 01 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలోని కెసిఆర్‌నగర్‌కు చెందిన పందిర్ల శ్రీనివాస్‌గౌడ్ (54)గీతా కార్మికుడు తన ఇంట్లో ఫ్యానుకు శుక్రవారం ఉరివేసు కొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డబుల్ బెడ్ రూమ్‌లో నివసిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులతో నివసిస్తాడు. శుక్రవారం గ్రామంలోని ఓశుభకార్యానికి తన భార్య లక్ష్మి కుమారుడు శివ వెళ్ళారు. అనంతరం తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని డెడ్ బాడీని కిందికి దించి సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# పలువురికి సన్మానం



**చురకలు విలేఖరి,హుజురాబాద్, మే 01 :** హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల జరిగిన మున్సిపల్ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో కోఆప్షన్ మెంబర్గా జమదగ్ని కి కూడా కో ఆప్షన్ సభ్యునిగా ఎన్నుకున్నారు జమదగ్ని గతంలో మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసే పదవి విరమణ పొందిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీకి చురుకుగా పనిచేస్తున్నందుకు అయినను గుర్తిస్తూ ఒక మండల విద్యాశాఖ అధికారి కూడా హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గంలో పా ఆప్షన్ మెంబర్గా అవకాశం కల్పించిన హుజురాబాద్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి ప్రణవ్ బాబు పదవి విరమణ పొందిన ఒక ఉద్యోగికి కూడా అవకాశం కల్పించారు ఆ సందర్భంలో కో ఆప్షన్ నెంబర్ జమదగ్నికి ఉద్యోగ సంఘ నాయకులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ జి బిక్షపతి విష్ణు అతిథులు జమదగ్నికి పూలదండలు శాలువాలతో సన్మానించి



స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్**

హుజురాబాద్ నియోజవర్గం వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రవణ్ కుమార్ కలిసిన సందర్భంగా తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రవణ్ కుమార్ కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శాల్వాతో పూలదండలతో సన్మానం చేసి స్వీట్ తినిపించినారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ నీతి నిజాయితీతో ఎంతో మంచిగా పని చేస్తూ అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య కేంద్రాలకు తనకీలు చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు సరిగా పని చేస్తున్నారా లేరా అని తనకీలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఎలా పనిచేస్తున్నారని ప్రజల ద్వారా తెలుసుకుంటూ వారికి కూడా సలహాలు ఇస్తూ మీ ఆరోగ్యాలు జాగ్రత్తగా ఉంచుకోవాలని చుట్టాలు పొగ లిక్కర్ అలాంటి అలవాట్లు ఉంటే మానుకోవాలని మీ ఆరోగ్యం బాగుంచుకోవాలంటే మీరు ఇలాంటి పనులను మానుకోవాలని ప్రతిరోజు ఉదయం అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సిబ్బంది ఉన్నారా లేరా అని తెలుసుకుంటూ ప్రజలకు మంచిగా సేవ చేయాలని పేద ప్రజలు ఆరోగ్య కేంద్రాలకు వస్తా ఉంటారు వారికి అన్ని రకాల ఇంజక్షన్లు మందులు ఇచ్చి వారు ఆరోగ్యంగా కోలుకోవడానికి ప్రతి వైద్యారోగ్య శాఖ ఉద్యోగి పని చేయాలని అలాగే ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు అందరూ సరియైన సమయంలో వైద్య ఆరోగ్య కేంద్రంలో తమ విధులను నిర్వహించాలని ఇంత మంచి పేరు హుజురాబాద్ పట్టణానికి చెందిన శరన్ కుమార్ గుర్తింపు రావటం చాలా సంతోషమని ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు ఉద్యోగ సంఘ నాయకులు జి బిక్షపతి విష్ణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌గా రవిబాబు బాధ్యతల స్వీకరణ



**చురకలు ప్రతినిధి, నిర్మల్, మే, 01 :** నిర్మల్ మున్సిపల్ కమీషనర్ గా యం.రవి బాబు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు.

# ఖరీఫ్‌కు అనుకూలమైన వరి రకాలను ఎంపిక చేసుకోవాలి

**-కెవికె శాస్త్రవేత్త ఎన్.మహేష్**



**చురకలు ప్రతినిధి,బెల్లంపల్లి, మే 1 :** రైతులు ఖరీఫ్ కు అనుకూలమైన వరి రకాలను ఎంపిక చేసుకోవాలని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ఎన్. మహేష్ సూచించారు. శుక్రవారం బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో కే వి కే ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. మహేష్ రైతులకు యూరియా వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పంటల వైవిధ్యం , పంటలకు నీటి నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ సహజ వ్యవసాయం ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి, ఉప సర్పంచ్ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ లతో పాటు గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఘనంగా మేడే సంబరాలు






**చురకలు ప్రతినిధి,బెల్లంపల్లి, మే 1:** చికాగో అమరవీరుల పోరాటానికి నిలువెత్తు సాక్ష్యమైన మేడే వేడుకలను శుక్రవారం బెల్లంపల్లిలో కార్మిక సంఘాల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సింగరేణి గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో చికాగో గుర్త వీరులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. నవోదయ కళాకారుల బృందం తమ పాటలతో అమరుల త్యాగాలను స్మరించుకుంది. సింగరేణి గని కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన 29 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకునేంతవరకు కార్మికుల పక్షాన పోరాటం సాగిస్తామన్నారు. కేరళ, కర్ణాటక, బెంగాల్ రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోర్టులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ నాయకులు ఎన్నం శంకర్,నవోదయ సాంస్కృతిక కళాకారు లు రాజ్ కిరణ్, మల్లేష్,రమేష్,విలాస్,ఆనంద్, విజయ్ కుమార్, సునీత, సంగీత, సమ్మయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎం సీ పీ ఐ యూ ఆధ్వర్యంలో...**

ఎం సిపిఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ల ఆధ్వర్యంలో శుక్రవారం బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నల్, కన్నెపల్లి,తాండూర్,బెల్లంపల్లి, మండలాలతో పాటు బెల్లంపల్లి పట్టణంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. బెల్లంపల్లి పట్టణంలోని ఎస్‌బీఐ,కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద ఎం సిపిఐయూ పార్టీ జెండాలను ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. కన్నెపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మే డే వేడుకల్లో భాగంగా ఎం సిపిఐయూ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చికాగో అమరవీరుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా కార్మిక రైతు వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను గద్దదించాలని, కష్టజీవుల రాజ్యం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ యూ పార్టీ నాయకులు మహేష్, రాజశేఖర్, మల్లేష్, సతీష్, రాధ సులోచన, రాధ, అమర్య, రామకృష్ణ, దుర్గం రాజేశ్వరి, దుర్గం గంగక్క, మల్లేష్, ముమ్మిడి రాజకుమార్, ధర్మయ్య, రమేష్ లు పాల్గొన్నారు.

# మంత్రిని సన్మానించిన జాకీర్



**చురకలు ప్రతినిధి కోరుట్ల,మే 01 :** మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్‌లు మంజూరు చేసిన సందర్భంగా జగిత్యాలకు విచ్చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు ని మెటుపల్లి పట్టణం 7వ వార్డు ఇన్‌చార్జ్ అబ్దుల్ జాకీ ఘనంగా సన్మానించారు.

# కార్మికులకు అండగా ఉంటాం

**-ప్రభుత్వ పథకాలపై కార్మికులకు అవగాహన పెంచాలి**
**-ఏటీసీ, టామ్ కామ్ ను సద్వినియోగం చేసుకోవాలి**
**-కలెక్టర్ చిత్ర మిశ్రా**
**-కలెక్టరేట్ ఆడిటోరియంలో మేడే వేడుకలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 01 :** సమాజ అభివృద్ధిలో కీలకమైన కార్మికుల ఆరోగ్యం, భద్రతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కలెక్టర్ చిత్రా మిశ్రా భరోసానిచ్చారు.శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులను వెల్ఫేర్ బోర్డు కింద నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, అందించే ఆర్థిక సాయం వారికి తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.బాయిలర్స్, ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ అధికారులు తరచుగా పరిశ్రమలను తనిఖీ చేస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నమోదు కాని పరిశ్రమలు గుర్తించి చట్ట పరిధిలోకి వచ్చేలా చూడాలన్నారు.వీధి వ్యాపారులు, గ్రిగ్, మున్సిపల్ తదితర విభాగాల్లో పనిచేస్తూ అసంఘటిత కార్మికులుగా నమోదు కాకుండా ఉంటే వెంటనే నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు.కార్మికులకు ఈఎస్ఐ ద్వారా అందుతున్న వైద్య సేవలు వివరిస్తూ.. కార్మికులు- యజమాని మధ్య మంచి వాతావరణం ఉండేలా చూడాలన్నారు.18-40ఏళ్ల కార్మికులను కింద నమోదు చేయించాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్‌లో మాత్రమే కాకుండా తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మికులు లేని జిల్లాగా కరీంనగర్ ను తీర్చిదిద్దాలని వివరించారు.కార్మికుల పిల్లలకు అందించే విద్య,అంగన్వాడి కేంద్రాల సేవలు వివరించాలన్నారు.ఉపాధి కల్పన శాఖ అందించే నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని కార్మికులకు సూచించారు. నైపుణ్యాలు కలిగిన కార్మికులకు టామ్ కామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల ఆరోగ్యం,కుటుంబ భద్రతకు పెద్దపీట వేస్తుందన్నారు. ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా నైపుణ్యాలు కల్పిస్తూ జపాన్, జర్మనీ, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మ్యాన్ హోల్‌లో మనుషులకు బదులు యంత్రాలు ఉపయోగించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కార్మికులకు అన్ని వసతులు కల్పించాలన్నదే లేబర్ డే ఉద్దేశమన్నారు.అన్ని వర్గాల కార్మికుల హక్కులు రక్షించాలని పేర్కొన్నారు. మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల శ్రమతోనే దేశం,రాష్ట్రం, నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. శానిటేషన్ కార్మికుల నగరాన్ని శుభ్రం చేస్తుండటంతోనే మనం ఆరోగ్యంగా ఉంటున్నామని వివరించారు.వారి భద్రత,బీమా,సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వేతన సవరణ చేపట్టి జీతాలు పెంచుతామని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు.అంతకుముందు రాష్ట్ర కార్మిక శాఖ రూపొందించిన బ్రోచర్ ఆవిష్కరించారు.అనంతరం బెస్ట్ ఎంప్లాయిమెంట్ అవార్డులు, బెస్ట్ మేనేజ్మెంట్ అవార్డు, స్పెషల్ కేటగిరి పురస్కారాలు అందించారు.ఈ సందర్భంగా సంస్కృతిక కళాకారుల నృత్యాలు అలరించాయి.ఈ సమావేశంలో రెవెన్యూఅదనపుకలెక్టర్ శ్రీనివాసరెడ్డి , ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ తిరుపతిరావు, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, మేయర్ కొలగాని శ్రీనివాస్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రికార్డుల్లో అభివృద్ధి... వాస్తవంలో దాహార్తి...

**- బోరు ఖరాబై నెలరోజులు... తాగునీటి కోసం ప్రజల తంటాలు**
**- బిందెలతో గ్రామపంచాయతీ వద్ద వార్డు సభ్యురాలి నిరసన**



**చురకలు, విలేఖరి, ముస్తాబాద్, మే 01 :** ముస్తాబాద్ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. వార్డులో ఉన్న బోరు ఖరాబై నెలరోజులు గడిచినా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. బోరును గుంజి నేల గడుస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేపుతోంది.నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని కాలనీలోకి వాటర్ ట్యాంకర్‌ను పంపించినప్పటికీ, కొంతమంది తెలియని వ్యక్తులు దానిని వెనక్కి పంపించడం మరింత వివాదానికి దారితీసింది.ఈ ఘటనపై ఆగ్రహించిన తొమ్మిదవ వార్డు సభ్యురాలు బండి సుమలత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.దీంతో స్పందించిన అధికారులు మళ్లీ వాటర్ ట్యాంకర్‌ను కాలనీలోకి పంపించారు. అలాగే పాడైన బోరు విషయంపై అధికారులను ప్రశ్నించగా, స్టోర్‌రూమ్‌లో స్పేర్ బోరు మోటర్ ఉందని,దానిని త్వరలోనే పాడైన బోరు స్థానంలో అమర్చి పునరుద్ధరిస్తామని తెలిపారు.ఇక ముందు జరిగిన గ్రామసభలో ఎంబి రికార్డుల్లో కొత్త బోరును పునరుద్ధరించామని పేర్కొనడంపై స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని,నిర్లక్ష్యానికి ముగింపు పలకాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నాలుగు కార్మిక కోడ్‌ల రద్దుకై ఉద్యమించాలి

**- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 01 :** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో ఉద్యమించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ప్రపంచకార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని 141 వ మేడే వేడుకలు బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఏఐటీయూసీ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజ్ సతీష్, ఎస్ఎఫ్ఐ ,ఏఐ వై ఎఫ్ జెండాలను సోతుకు ప్రవీణ్ కుమార్ అరుణ పతాకాలను ఎగురవేసి ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టడానికి కోసం ఎన్నో సంవత్సరాలు పోరాడి సాధిం చుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాసిందని మండిపడ్డారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి,ఏఐటీ యూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, జి శ్రీనివాస్, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, తాళ్ల పోశం,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వముల శ్రీకాంత్, పొన్న గంటి లావణ్య, గోలి లావణ్య పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ గీత ఆశ్రమ వార్షికోత్సవం



**చురకలు విలేకరి,ధర్మపురి,మే 1 :** మండలం లోని తీగలధర్మారం శ్రీకృష్ణ గీత ఆశ్రమంలో 47వ వార్షికోత్సవము ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో త్రి కుండీ సంపూర్ణ గీత హవన యజ్ఞం నిర్వహించారు.శ్రీకృష్ణ పరమాత్మకు అభిషేకం తులసి పూజ గోపూజ పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో శ్రీకృష్ణ గీతాశ్రమ అధ్యక్షులు వేముల రాజిరెడ్డి ధర్మజాగరణ విభాగ్ ప్రముఖ అశోక్ రావు యజ్ఞ నిర్వహణ వేముల రాంరెడ్డి గ్రామ సర్పంచ్ పందిరి అశోక్ మాజీ సర్పంచులు జంగిలి ప్రభాకర్,పందిరి తిరుపతి మార్కెట్ డైరెక్టర్ ఎన్నం మధుకర్ రెడ్డి బాబు రెడ్డి వేముల మల్లేశం సుధాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి గంధం రమేష్ సిగిరి జలపతి అల్లి రాజేశం సురేందర్ రాయమల్లు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**చురకలు విలేకరి,గొల్లపల్లి,మే 1 :**గొల్లపల్లి గ్రామంలో లోవోల్టేజ్ కరెంటుతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా ఈవిషయాన్ని గ్రామ ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి అడ్లూరి గొల్లపల్లి గ్రామానికి చెందిన రెండు ట్రాన్స్ ఫార్మర్లు, 100 కేజీఏ 63 కెవిఏ మంజూరు చేయించారు. ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు సహకరించిన ఏ ఈ రాజ్ కుమార్, లైన్ మెన్ గంగారాం నాయక్, అసిస్టెంట్ లైన్ మెన్ అనిల్ లకు గొల్లపెల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## హుజురాబాద్‌లో మే డే



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 1 :** హుజురాబాద్ లో పలుచోట్ల కార్మికులు మే డే ను నిర్వహించుకున్నారు. టింబర్ మిల్లులో రైస్ మిల్లులో సీడ్ ప్లాంట్లలో పనిచేసే కార్మికులు జెండాలను ఎగురవేశారు. స్థానిక బస్ డిపో కార్యాలయం వద్ద అన్ని యూనియన్ల కార్మికులు ఎర్రజెండా ఎత్తి గౌరవ వందనం చేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. కార్మికుల హక్కుల కోసం సంక్షేమం కోసం పోరాడదాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి టి ఎస్ సింగ్ మాట్లాడుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం పాలకులు అధికారులు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ప్రపంచం నడుస్తుందంటే దానికి కారణం కార్మికులే అని ప్రతి వస్తువు ఉత్పత్తి వెనుక కార్మికులు ఉన్నారని, సంఘటిత అసంఘటిత రంగాల్లో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్మిక యూనియన్ల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి**

**-కార్మికుల హక్కుల కోసం పార్లమెంట్‌లో పోరాడుతా: పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 1 :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి కార్మికుల హక్కులు, సంక్షేమంపై ప్రభుత్వ కట్టుబాటును స్పష్టం చేశారు. గతంలో కార్మికులు అధిక పని గంటలు, కనీస వేతనాల లేమి, భద్రతా లోపాలు వంటి అనేక సమస్యలను ఎదుర్కొన్నారని మంత్రి గుర్తుచేశారు. ఆజీవితేతకు గురైన కార్మికుల కోసం పూర్వ నాయకులు పోరాటాలు చేసి హక్కులను సాధించారని తెలిపారు. తన తండ్రి, మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయం లో కార్మిక ఉద్యమాలు బలంగా సాగాయని, ఇప్పుడు యాజమాన్యాలు-- కార్మికులు పరస్పర సహకారంతో ముందుకు సాగే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. 2047 నాటికి దేశాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే సమిష్టి కృషి అవసరమని,ముఖ్యంగా కార్మికుల కు నైపుణ్య శిక్షణ కీలకమని అన్నారు. రాష్ట్రంలో 120 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీఎస్) ద్వారా సుమారు 20,000మంది యువతకు శిక్షణ అంది స్తున్నామని,కార్మికుల పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన కోర్సులు కూడా ప్రవేశపెట్టి ఉత్పాదకత పెంపుపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి బడ్జెట్‌లో కార్మిక శాఖకు రూ.90 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.టామ్ కం ద్వారా యువత కు శిక్షణ ఇచ్చి జర్మనీ వంటి దేశాల్లో ఉద్యోగ అవకా శాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్‌ను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ ఆధారిత కార్మికులకు చట్టబద్ధ రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చినట్లు మంత్రి వివరించారు. ఈఎస్ఐ ద్వారా కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వాటిని మరింత విస్తరించేందుకు కృషి కొనసాగు తోందన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రాముఖ్యత ఇచ్చారని గుర్తుచేశారు. 8 గంటల పని విధానాన్ని ప్రోత్సహించిన అంబేద్కర్ ఆలోచనలు ఇప్పటికీ మార్గదర్శకమని అన్నారు. కాకా వెంకటస్వామి కార్మికులు, సింగరేణి కార్మికుల కోసం చేసిన సేవలను స్మరించారు.ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, "కార్మికుల చెమటతోనే దేశం నడుస్తోంది. వారికి గౌరవం, భద్రత,హక్కులు కల్పించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే కార్మిక యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం కాలానుగుణ అవసరం" అని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ''రాజీవ్ ద్వారా గ్రామీణ యువతకు కూడా ఆధునిక సాంకేతిక శిక్షణ అందుతుందని, ఇది వలసలను తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు.గిగ్ వర్కర్లు,నిర్మాణ కార్మికులు , హమాలీలు, సింగరేణి కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో బలంగా వినిపిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల పిల్లలకు విద్య, నైపుణ్య, ఉపాధి రంగాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎంపీ పేర్కొన్నారు.

## ఎంపిహెచ్‌ఏ ఫలితాలు విడుదల చేయాలి



**-డిప్యూటీ సీఎం భట్టికి జేఏసీ నేతల వినతి**

**జగిత్యాల ప్రతినిధి,మే 1 :** ఎంపిహెచ్‌ఏ (మహిళా)సెకండ్ ఏఎన్ఎం రిక్రూట్‌మెంట్ తుది ఫలితాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో అభ్యర్థులు శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు.జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, రామకృష్ణ, ఓఎస్డి పాక రమేష్, 2వ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పదాల మమత, సంఘం నాయకురాళ్లు కే.ధనలక్ష్మి,కవితలు డిప్యూటీ సీఎం ను హైదరాబాద్ లో కలిసి సమస్యలను వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారాని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 2024లో సిబిటి పరీక్ష పూర్తయినా ఏడాది గడిచినా ఫలితాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీస్ వెయిటేజీ మార్కులపై హైకోర్టులో ఉన్న కేసులో ఇటీవల తీర్పు వెలువడిందని, ఆ తీర్పును తాము పూర్తిగా అంగీకరిస్తున్నామని తెలిపారు. దీనిపై మళ్లీ అప్పీల్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది పదవీ విరమణ, పదోన్నతుల వల్ల ఏర్పడిన అదనపు ఖాళీలను కూడా ఈ రిక్రూట్‌మెంట్‌లోనే భర్తీ చేయాలని కోరారు. తాము 20 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో సేవలు అందిస్తున్నామని, వయస్సు మీరుతోందని, జాప్యం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతు న్నామని వాపోయారు.తుది ఎంపిక జాబితాను వెంటనే విడుదల చేసి, పర్మినెంట్ నియామకాలు చేపట్టాలని డిప్యూటీ సీఎంను వారు కోరారు.

# అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి కృషి

**-కార్మికుల పోరాటమే మేడే కు స్ఫూర్తి**

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలు**

**-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**



**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల మే 01 :** అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలను శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..కార్మికులకు మే డే శు భాకాంక్షలు తెలియజేశారు.మే డే వేడుకలు ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారి స్ఫూర్తిగా నిర్వహి స్తున్నారని తెలిపారు.కార్మికుల కష్టం, చెమట చుక్కలతో రూపు దిద్దుకున్న వస్తువులను మనం నిత్య జీవితంలో ఉపయోగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్ల కోసం అసెంబ్లీలో చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నారని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దేశంలోని ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు కార్మికుల శ్రమ వల్ల నేటికి చెక్కు చెదరకుండా ఉన్నాయని వివరించారు. వేలాది మంది కార్మికులు పని చేస్తున్న ఆర్టీసీలో ఉన్న సమస్యలను మూడు రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ముంగిపు పలికారని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం లో ఐటీఐ లను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసిందని వెల్లడించారు. రతన్ టాటా వారితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి.. నూతన టెక్నాలజీకి అనుగుణంగా మండేపల్లి, రుద్రంగికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేశారని వెల్లడించారు.కార్మిక శాఖ ఆధ్వర్యంలో అందించే వివిధ పథకాలు వినియోగించాలని పిలుపు నిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొనే కోర్సులు ఉన్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు.

**అందరికీ గౌరవం ఇవ్వాలి**

మహాత్మా గాంధీజీ ప్రకారం అందరికీ సమాన గౌరవం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నదని తెలిపారు. కార్మికులకు కనీస వసతులు కల్పిస్తుందని వివరించారు. భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఆ శాఖ ద్వారా అందించే పథకాలు, లబ్ధి పొందాలని సూచించారు. అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో కార్మికులకు బీమా చేయిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల వారికి కూడా ప్రభుత్వం బీమా అందిస్తుందని వివరించారు. అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ కుటుంబ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని పేర్కొన్నారు. స్థానిక పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా యువత, విద్యార్థులకు శిక్షణ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని వెల్లడించారు. శిక్షణకు యువత తప్పకుండా హాజరు కావాలని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇక్కడ శిక్షణ పొందుతున్న వారు అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.ఉత్తమ ప్రతిభ చూపిన పలు సంస్థలు,ఉద్యోగులు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. వైద్య ఆరోగ్య శాఖ, బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ కవిత, సర్పంచులు సాగర్, రచన తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**-పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**




**చురకలు విలేకరి ,మెట్‌పల్లి రూరల్,మే 1 :** మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని,స్వామివారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టీజీడిఏ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా డా. అమరేశ్వర్







**చురకలు విలేకరి,మెట్‌పల్లి,మే 1 :** తెలంగాణ ప్రభుత్వవైద్యుల అసోసియేషన్ (టీజీడిఏ) జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షునిగా మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ సర్జన్ డా. అమరేశ్వర్ ఎన్నికయ్యారు.బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు.ప్రధాన కార్యదర్శిగా డా.జైపాల్ రెడ్డి, కోశాధికారిగా డా.నవీన్,ఉపాధ్యక్షులుగా డాక్టర్లు చైతన్య సుధ, పవన్, జ్యోత్స్న రాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రిటర్నింగ్ అధికారి డా.అరుణ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ముగిసింది.ఈ సందర్భంగా డా.అమరేశ్వర్ మాట్లాడుతూ.. వైద్యుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.